ONE PERSON CAN MAKE DIFFERENCE
B.K. YADAV FOUNDATION

# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
సెప్టెంబరు 30, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## మహిళా సమాఖ్యలతో బస్సులు కొనిపిస్తాం..

వాటిని ఆర్టీసీకి అద్దెకు తీసుకుంటాం

త్వరలో ఆర్టీసీలో ఉద్యోగ ఖాళీల భర్తీ

దశలవారీగా 2400 ఎలక్ట్రిక్ బస్సులు

మంత్రి పొన్నం ప్రభాకర్



కరీంనగర్, లింగాలఘణపురం, సిద్దిపేట అర్బన్, సెప్టెంబరు 29 : రాష్ట్రంలోని మహిళా సమాఖ్యలచే బస్సులను కొనుగోలు చేయించి అద్దె ప్రాతిపదికన ఆర్టీసీకి నడిపించనున్నామని, ఆ మేరకు మెప్మాతో సంప్రదింపులు జరుపుతున్నామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆదివారం కరీంనగర్, జనగామ జిల్లా లింగాలఘణపురంలో జరిగిన కార్యక్రమాల్లోనూ, సిద్దిపేటలో మీడియాతోనూ ఆయన మాట్లాడారు. కరీంనగర్–జేబీఎస్ మార్గంలో తిరిగే 35 ఎలక్ట్రిక్ ఆర్టీసీ బస్సులను కరీంనగర్‌లో ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి, మేడిపల్లి సత్యం, సంజయ్‌కుమార్‌లతో కలిసి ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కరీంనగర్‌లో త్వరలోనే

(మిగతా 2వ పేజీలో)




## మహిళల ఆరోగ్య సంరక్షణే ధ్యేయం

వారు బాగుంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది

నగరవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం సంతోషం

'పింక్ పవర్ రన్'లో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ , సెప్టెంబరు 29 : మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం కూడా ఆరోగ్యంగా ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మహిళల ఆరోగ్య సంరక్షణకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (ఎంఈఐఎల్), సుధారెడ్డి ఫౌండేషన్ సంయుక్తంగా గచ్చిబౌలి స్టేడియం వద్ద నిర్వహించిన 'పింక్ పవర్ రన్'లో రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు. ఈ పరుగులో విజేతలను సీఎం రేవంత్ సత్కరించారు. ఈ సందర్భంగా

(మిగతా 2వ పేజీలో)

## అశోక్ చవాన్‌లా దొరికావు

::: సీఎం రేవంత్‌పై కేటీఆర్ ట్వీట్



హైదరాబాద్:'బావమరిదితో లీగల్ నోటీసు పంపితే నీ అక్రమ దందాల గురించి మాట్లాడుడు బంద్ చేస్తా అనుకుంటున్నావా?'అని సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ మేరకు కేటీఆర్ ఆదివారం(సెప్టెంబర్29) ఎక్స్(ట్విటర్)లో ఒక పోస్టు చేశారు. 'ఆదర్శ్ కుంభకోణంలో మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్ చవాన్‌ల్లా నువ్వు దొరికావు. నీ రాజీనామా తప్పదు. బావమరిదికి అమృతం పంచి, పేదలకు విషం ఇస్తుంటే చూస్తూ ఊరుకోం.సీఎం ఆధ్వర్యంలో ఉన్న శాఖలోనే ఆయన బావమరిది శోద కంపెనీకి రూ.1,137 కోట్ల టెండర్ కట్టబెట్టింది నిజం.అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్స్ 7,11,13ని సీఎం ఉల్లంఘించారు. శోద కంపెనీ గత రెండు సంవత్సరాలుగా రెండు కోట్లు మాత్రమే లాభం ఆర్జించిన ఒక చిన్న కంపెనీ.ఈ కుంభకోణంలో ఢిల్లీలో ఉన్న నీ బీజేపీ దోస్తులు కూడా నిన్ను కాపాడడం కష్టమే.ఈ దేశంలో న్యాయవ్యవస్థ బలంగా, నిజాయితీగా ఉన్నది'అని కేటీఆర్ ట్వీట్‌లో పేర్కొన్నారు.



## వరద సహాయక చర్యలు భేష్!

ఆర్మీ జనరల్ రాకేష్ మనోచాకు సీఎం కృతజ్ఞతలు




## రేపు తిరుమలకు పవన్ కల్యాణ్

2న శ్రీవారిని దర్శించుకోనున్న డిప్యూటీ సీఎం

లడ్డూ కౌంటర్, వెంగమాంబ కాంప్లెక్స్ పరిశీలన


3న దీక్ష విరమణ.. తిరుపతిలో వారాహి సభ



## హెజ్‌బొల్లా అగ్రనేత హతం

క్షిపణి దాడుల్లో నబీల్ మృతి..

లెబనాన్‌పై కొనసాగుతున్న దాడులు



## శెభాష్ తెలంగాణ!

మొక్కలు నాటడంలో రాష్ట్ర ప్రజల చొరవ అభినందనీయం

'ఏక్ పేడ్.. మా కే నామ్' లక్ష్యాన్ని మించారు

'మన్ కీ బాత్'లో ప్రధాని అభినందనలు

నాలుగేళ్లుగా ప్రతిరోజూ

ఓ మొక్క నాటిన కేఎన్ రాజశేఖర్‌పై ప్రధాని ప్రశంసలు

పదేళ్ల మన్ కీ బాత్‌పై మోదీ భావోద్వేగం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 29 : లక్ష్యాన్ని మించి మొక్కలు నాటిన తెలంగాణ ప్రజలపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించారు. 'ఏక్ పేడ్ మా కే నామ్' (అమ్మ పేరిట ఒక మొక్క) కార్యక్రమంలో భాగంగా రికార్డు స్థాయిలో మొక్కలు నాటారని పేర్కొంటూ రాష్ట్ర ప్రజలకు అభినందనలు తెలిపారు. దేశ ప్రజల్ని ఉద్దేశించి రేడియోలో మోదీ మాట్లాడే 'మన్ కీ బాత్' తాజా ఎపిసోడ్ ఆదివారం ప్రసారమైంది. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రారంభించిన 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమాన్ని ఈ సందర్భంగా మోదీ ప్రస్తావించారు. ప్రజల భాగస్వామ్యానికి ఈ కార్యక్రమం చక్కని ఉదాహరణని, ఎంతోమందికి స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. తెలంగాణకు చెందిన కేఎన్ రాజశేఖర్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ.. పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా ఆయన నాలుగేళ్లుగాప్రతి రోజు ఒక మొక్క నాటారని, రాజశేఖర్‌కు ఉన్న నిబద్ధత తనతోసహా అందరినీ ఆశ్చర్య పరుస్తుందని మోదీ తెలిపారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని రాజశేఖర్ ఒక ఉద్యమంలాగా, కఠినమైన వ్రతంలా నిర్వహించారని కొనియాడారు. ఈ ఏడాది ప్రమాదానికి గురైన తర్వాత కూడా ఆయన తన దృఢ సంకల్పాన్ని వదలకపోవడం అత్యంత గొప్ప విషయని ప్రశంసించారు. రాజశేఖర్‌కు హృదయపూర్వకంగా అభినందనలు తెలిపారు. తెలంగాణ, ఉత్తరప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలు

(మిగతా 2వ పేజీలో)



## చంద్రబాబు దీనికన్నా వేరే సాక్ష్యం కావాలా?..

లడ్డూ వివాదంపై వైఎస్ జగన్

తాడేపల్లి : సత్యమేవ జయతే అంటూ వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ట్వీట్ చేశారు. లడ్డూ ప్రసాదంపై మాట మార్చిన ఈవో, చంద్రబాబుపై ఎక్స్ వేదికగా వైఎస్ జగన్ వీడియోలు పోస్ట్ చేశారు. దీని అర్థం ఏంటి చంద్రబాబు? దీని కన్నా వేరే సాక్ష్యం కావాలా? అంటూ వైఎస్ జగన్ ప్రశ్నించారు. కాగా, సెప్టెంబర్ 18వ తేదీన సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.తిరుమల లడ్డూలో'యానిమల్ ఫ్యాట్ కలిసిందంటూ కొత్త వివాదానికి తెరలేపారు. "భక్తులకు పెట్టే ప్రసాదం అపవిత్రం చేసే విధంగా ఉంది, ఓసారి బాధేస్తుంది నాసిరకమైన ఇంగ్రిడియంట్స్ కాకుండా యానిమల్ ఫ్యాట్ కూడా వాడారు"అని చంద్రబాబు అసత్యాలు వల్లివేశారు. సెప్టెంబర్ 22వ తేదీన చంద్రబాబు మరోసారి మాట్లాడుతూ.. తిరుమలకు నాలుగు నెయ్యి ట్యాంకర్లు వచ్చాయని, దానిని వాడారని చంద్రబాబు మళ్లీ అబద్ధాలను (మిగతా 2వ పేజీలో)

# పారిశుద్ధ్య కార్మికులకు ఉచితంగా లక్ష రూపాయల ప్రమాదబీమా

## మీర్పేట్ లో స్వచ్ఛత 2024 కార్యక్రమం ప్రారంభం





రంగారెడ్డి, వార్త మిర్రర్ : నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ హైదరాబాద్ రీజినల్ కార్యాలయం వారి ఆధ్వర్యంలో స్వచ్ఛత 2024 కార్యక్రమాన్ని మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ 16వ వార్డు డివిజన్ ఆర్ సి ఐ రోడ్డులో లయన్స్ భవన్ వద్ద ఎన్ ఐ సి అసిస్టెంట్ మేనేజర్ కృష్ణ ప్రసాద్ సారధ్యంలో స్థానిక కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేయర్ శ్రీమతి మూడవత్ దుర్గా దీప్ లాల్ చౌహాన్ , డిప్యూటీ మేయర్ తీగల విక్రం రెడ్డి , డిప్యూటీ జనరల్ మేనేజర్ నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ హైదరాబాద్ రీజినల్ కార్యాలయం ఆర్. లలిత కళ , స్థానిక 16వ వార్డు డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ , జిల్లేలగూడ గీతాంజలి లైన్స్ క్లబ్ ఫౌండర్ చైర్మన్ సురసాని సుధాకర్ రెడ్డి , రాష్ట్ర బంజారా సంఘం నాయకులు దీప్ లాన్ చౌహన్ ఈ కార్యక్రమానికి సారధ్యం వహించిన ఎన్ ఐ సి (హెచ్ ఆర్ ఓ ) అసిస్టెంట్ మేనేజర్ కృష్ణ ప్రసాద్ విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లయన్స్ భవన్ చుట్టూ ఆర్ సీ ఐ మెయిన్ రోడ్డులో ఉన్న చెత్తాచెదారాన్ని పిచ్చి మొక్కలను మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పారిశుద్ధ్య సిబ్బంది, కార్యక్రమానికి విచ్చేసిన వారందరూ కలిసి పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ లో సేవలందిస్తున్నటువంటి పారిశుద్ధ్య సిబ్బంది, కామాటిలు , నీటి సరఫరా సిబ్బంది, ఎలక్ట్రిషన్లు, స్వచ్ఛందంగా నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ వారు 150 మందికి , 50 మందికి స్థానిక కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ , మరియు 50 మందికి గీతాంజలి లయన్స్ క్లబ్ జిల్లేలగూడ ఫౌండర్ చైర్మన్ సురసాని సుధాకర్ రెడ్డి (మొత్తం 250 మందికి)వారి సొంత ఖర్చులతో ఒక సంవత్సరం కాలం ప్రమాద బీమా ను (ఒక లక్ష రూపాయల) ఉచితంగా ఇవ్వడానికి ముందుకు వచ్చారు. ఈరోజు పారిశుద్ధ్య సిబ్బంది 30 మందిని శాలువాతో సన్మానించి ఒకచిన్నబహుమతిని ఇచ్చి ప్రమాద బీమా ఇన్సూరెన్స్ పత్రాలను అందజేయడం జరిగింది. రెండు మూడు రోజుల్లో మిగతా వారికి ప్రమాద బీమా పత్రాలను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ , డిప్యూటీ మేయర్ మరియు కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిధులు అందరూ మాట్లాడుతూ మన ప్రాంతాన్ని ప్రతి ఇంటి ముందు ప్రతిరోజు శుభ్ర పరుస్తూ అత్యవసర సేవలు చేస్తున్న పారిశుద్ధ్య సిబ్బందిని గుర్తించడం ఎంతో గర్వకారణం అని అదే విధంగా వారికి ప్రమాద బీమాను ఉచితంగా అందించడం, బీమా కొరకు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న వారిని అభినందించవలసిన విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎం ఎం సి పారిశుద్ధ్య సూపర్వైజర్లు కొమ్మని మహేందర్ , రంజిత్ , గొట్టే బాలకృష్ణ ,దాసరి జీవన్ కుమార్ , ఇంద్రసేనారెడ్డి మరియు పారిశుద్ధ్య సిబ్బంది , నీటి సరఫరా సిబ్బంది , నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ ఉద్యోగులు వివిధ హోదాలలో ఉన్న ఇన్సూరెన్స్ అధికారులు పాల్గొన్నారు.







## ట్రస్మా ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం

రంగా రెడ్డి, వార్త మిర్రర్ : తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ( ట్రస్మా) ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లాలోని ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డును అందించడం జరిగింది. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ట్రస్మా చైర్మన్ సిద్దాల బీరప్ప ,సెక్రటరీ ఎమ్.ఐ. గుల్షని, ట్రెజరర్ మల్లెల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ఉపాధ్యాయులను శాలువతో సత్కరించి మెమెంటో తో ఘనంగా సత్కరించారు. ప్రైవేటు ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తింపు రావడం చాలా గర్వంగా ఉందని ఎంతో మంది ఉపాధ్యాయులు ఆనందంతో ఉబితబిబ్బయ్యారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సిద్దాల బీరప్ప మాట్లాడుతూ భావి భారత పౌరులను , అత్యుత్తమ భవిష్యత్తును విద్యార్థులకు ఇవ్వాలని ఉపాధ్యాయులు పడే తపనకు, కృషికి గుర్తింపుగా ఈనాడు మా ప్రైవేట్ విద్యా సంస్థల ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుతో సత్కరించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ట్రస్మా వైస్ ప్రెసిడెంట్ లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి, ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు .

# శివరాజ్ చేతికి సింగ్‌కు బీజేపీ పగ్గాలు?

### ఆరెస్సెస్, పార్టీ వర్గాల మద్దతు
### సుదీర్ఘ రాజకీయ, పాలన అనుభవం
### సవాళ్లను ఎదుర్కోవడంలో దిట్టగా పేరు



న్యూఢిల్లీ, సెప్టెంబరు 29: భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జాతీయ అధ్యక్షుడిగా జేపీ నడ్డా స్థానంలో పార్టీ పగ్గాలు ఎవరికి అప్పగిస్తారనేది ఆసక్తికరంగా మారింది. పార్టీ అధ్యక్ష పదవికి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్(65) పేరును ఆర్ఎస్సెసతో పాటు బీజేపీలోని పలు వర్గాలు సమర్థించినట్లు తెలుస్తోంది. ప్రశాంతంగా ఉండే తత్వం, రాజకీయ చతురతకు తోడు అసాధారణ మీడియా మేనేజ్‌మెంట్ నైపుణ్యాలు ఉన్న ఆయన బలమైన పోటీదారుగా నిలిచారు. మూడు దశాబ్దాలకు పైగా సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న శివరాజ్ సింగ్.. క్లిష్టమైన సవాళ్లను సైతం ఎదుర్కోగలనని నిరూపించుకున్నారని, అధ్యక్ష పదవి కోసం పోటీపడుతున్న ఇతర నాయకుల్లో ఎవరికీ ఈ లక్షణాలు లేవని ఆరెస్సెస్ వర్గాలు చెబుతున్నాయి. పార్టీ జాతీయ అధ్యక్ష పదవికి ఇప్పటివరకూ చర్చించిన నేతల్లో చౌహాన్ అత్యుత్తమ ఎంపికని, ఆయనకున్న ప్రజాదరణకు తోడు విస్తృతమైన అనుభవంతో పార్టీకి మరింత ప్రయోజనం చేకూరుతుందని తెలిపాయి. బీజేపీతో పాటు సంఘ్‌తో ఆయనకున్న దశాబ్దాల నాటి అనుబంధం కూడా పరిగణనలోకి తీసుకొనే అవకాశం ఉందని అభిప్రాయపడ్డాయి. ఆరెస్సెస్‌లో అజాతశత్రువుగా పేరొందిన శివరాజ్‌కున్న పోరాడే తత్వం, శ్రేణుల్లో ఏకాభిప్రాయాన్ని సాధించే నేర్పు జాతీయ స్థాయిలో బీజేపీని నడిపించే నాయకుడికి ఉండాల్సిన కీలక నైపుణ్యాలని ఆరెస్సెస్ ప్రముఖుడు ఒకరు అభిప్రాయపడ్డారు.

# శెభాష్ తెలంగాణ!

లక్ష్యానికి మించి మొక్కలు నాటి సరికొత్త రికార్డు సష్టించాయని మోదీ తెలిపారు. బుధవారం నాటికి దేశవ్యాప్తంగా 80 కోట్ల మొక్కలు నాటడం ద్వారా లక్ష్యాన్ని సాధించామని కేంద్ర పర్యావరణ శాఖ తెలిపిందని గుర్తు చేశారు. ప్రజలు మసాలా వార్తలు, నెగెటివ్ విషయాల పట్ల మాత్రమే ఎక్కువ ఆసక్తి చూపుతారన్న అభిప్రాయాన్ని మన్ కీ బాత్ తప్పని నిరూపించిందని మోదీ పేర్కొన్నారు. పాజిటివ్ వార్తలు, స్ఫూర్తిదాయక కథనాలనే ప్రజలు ఇష్టపడతారని అది నిరూపించిందన్నారు. మన్ కీ బాత్‌కు పదేళ్లు పూర్తయ్యాయని గుర్తు చేస్తూ.. తాజా ఎపిసోడ్‌తో తాను భావోద్వేగానికి గురవుతున్నానన్నారు. ఇటీవల తన అమెరికా పర్యటనలో ఆ దేశ ప్రభుత్వం భారత్‌కు చెందిన పలు ప్రాచీన కళాఖండాలను తనకు తిరిగి అప్పగించిందని, వీటిలో కొన్ని 4,000 ఏళ్ల కిందటివని మోదీ తెలిపారు.

**గత ప్రభుత్వాలకు ఓ ప్రణాళిక లేదు**

దేశంలో పట్టణాల అభివృద్ధిపై గత ప్రభుత్వాలకు ఒక ప్రణాళిక ఉండేది కాదని, అందుకే ఆ పాత పని సంస్కృతిని తాను విడిచిపెట్టానని మోదీ తెలిపారు. మహారాష్ట్రలో రూ.11,200 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని ఆదివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వాల తాలూకు పని సంస్కృతి కొనసాగి ఉంటే పుణె మెట్రో ఫేజ్-1 వంటి ప్రాజెక్టులు అమలయ్యేవి కావన్నారు.

# చంద్రబాబు దీనికన్నా వేరే సాక్ష్యం కావాలా?.. లడ్డూ వివాదంపై వైఎస్ జగన్

నిజం చేసే ప్రయత్నం చేశారు. టీటీడీ ఈవో శ్యామలరావు ఆ ట్యాంకర్లను వాడలేదని , వెనక్కి పంపామని చెబితే, ఏకంగా ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న చంద్రబాబు.. ఆ నెయ్యి వాడారంటూ అసత్యపు ప్రచారానికి దిగారు. ఇదే విషయాన్ని వైఎస్ జగన్ 'ఎక్స్' వేదికగా వీడియోలు పోస్ట్ చేసి చంద్రబాబు అసత్యపు ప్రచారాన్ని మరోసారి ఎండగట్టే యత్నం చేశారు.

# మహిళల ఆరోగ్య సంరక్షణే ధ్యేయం

ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న మహిళలకు సంఘీభావంగా నగరవాసులు పింక్ పవర్ రన్‌లో పెద్ద సంఖ్యలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. మహిళల కోసం మరిన్ని ఆస్పత్రులను నిర్మించనున్నట్లు తెలిపారు. మహిళా సంక్షేమం, ఆరోగ్యానికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యమిస్తుందని చెప్పారు. అందరూ కలిసికట్టుగా పనిచేస్తేనే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించగలమన్నారు. ఈ సందర్భంగా మేఘా కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ఆరోగ్యమే సంపద అన్నారు. రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించేందుకు ఈ రన్ నిర్వహించామని, భవిష్యత్‌లో ఈ తరహా కార్యక్రమాలు మరిన్ని చేపడతామని తెలిపారు. గచ్చిబౌలి స్టేడియం నుంచి 3, 5, 10 కిలోమీటర్ల విభాగాల్లో ఈ రన్ నిర్వహించారు. విద్యార్థులు, ప్రైవేట్ సంస్థల ఉద్యోగులు, ఔత్సాహికులు.. దాదాపు 12 వేల మంది ఈ పరుగులో పాల్గొన్నారు. రన్‌లో భాగంగా గిన్నిసబుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించేందుకు పక్షి ఆకారంలో అతి పెద్ద మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, శాట్ చైర్మన్ శివసేనా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సమాఖ్యలతో బస్సులు కొనిపిస్తాం

ఇదే తరహాలో మరో 39 బస్సులను సంస్థ వాడకంలోకి తెస్తుందన్నారు. అలాగే, నిజామాబాద్‌కు 67, వరంగల్‌కు 86, సూర్యాపేటకు 52, నల్లగొండకు 65, హైదరాబాద్‌కు 74 ఈ తరహా బస్సులు అందుబాటులోకి వస్తాయన్నారు. కాలుష్యరహిత సమాజం కోసం హైదరాబాద్ ఓఆర్ఆర్ లోపల ఎలక్ట్రిక్ బస్సులు నడపాలన్న సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు దశలవారీగా 2400 బస్సులను కొనుగోలు చేసేందుకు సంస్థ కసరత్తు చేస్తున్నదని తెలిపారు. అలాగే, మహాలక్ష్మి పథకంతో పెరిగిన రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను కొనుగోలు చేసేందుకు ఆర్టీసీ ప్రణాళికలు రూపొందిస్తున్నదని చెప్పారు. కొత్త బస్సులకు సరిపడా ఉద్యోగ ఖాళీలను త్వరలోనే భర్తీ చేస్తామని, ఇప్పటికే 3035 పోస్టుల నియామక ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. 2013 బకాయిలకు సంబంధించిన బాండ్ల డబ్బును కండక్టర్లు, డ్రైవర్లకు సంస్థ చెల్లించిందని, దసరాలోపు మిగతా ఉద్యోగుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామన్నారు. మూసీ పరివాహక ప్రాంతంలో అక్రమంగా నిర్మించిన ఇళ్లను మాత్రమే తొలగిస్తున్నామని, నివాసితులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయిస్తున్నామని మంత్రి పొన్నం తెలిపారు. ఈ విషయంలో ప్రభుత్వం ఎవరినీ ఇబ్బంది పెట్టడం లేదని, ఎక్కడా బలవంతంగా ఇళ్లను కూల్చడం లేదని స్పష్టం చేశారు. కానీ, ప్రతిపక్షాలు కావాలనే సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నాయని విమర్శించారు. వీలైనంత త్వరలో రాష్ట్రంలో నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తామని, ఇందులో పార్టీ సీనియర్లకు న్యాయం చేస్తామని అన్నారు. రాష్ట్రంలో కోర్టు తీర్పుకనుగుణంగా రిజర్వేషన్ల ప్రక్రియను చేపట్టేందుకు వేగవంతంగా కులగణన చేపట్టిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు ప్రభుత్వం ముందుకు సాగుతుందని మంత్రి పొన్నం చెప్పారు. కులగణన తర్వాత జనాభా ధామాషా ప్రకారం రిజర్వేషన్ల ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేస్తామన్నారు. గీత కార్మికులకు చెల్లించాల్సిన ఎక్స్‌గ్రేషియా లాంటి బకాయిలను దసరాలోపు చెల్లించేందుకు ఆర్థిక శాఖను ఆదేశిస్తామని చెప్పారు.


# రేపు తిరుమలకు పవన్ కల్యాణ్

### 2న శ్రీవారిని దర్శించుకోనున్న డిప్యూటీ సీఎం
### లడ్డూ కౌంటర్, వెంగమాంబ కాంప్లెక్స్ పరిశీలన
### 3న దీక్ష విరమణ.. తిరుపతిలో వారాహి సభ

అమరావతి, సెప్టెంబరు 29 : శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వ్యవహారంపై ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. తిరుమల పర్యటనకు వెళ్లనున్నారు. అక్టోబరు 1, 2వ తేదీల్లో ఆయన తిరుమలలో పర్యటిస్తారు. మంగళవారం మధ్యాహ్నం గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో రేణిగుంట చేరుకుంటారు. అక్కడ నుంచి నేరుగా అలిపిరి వద్ద ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి పాదాల చెంతకు చేరుకుని.. అక్కడ పూజలు నిర్వహిస్తారు. అనంతరం మెట్ల మార్గంలో తిరుమల కొండ ఎక్కనున్నారు. రాత్రి 9 గంటలకు కొండపైకి చేరుకుని రాత్రికి అక్కడే బసచేస్తారు. బుధవారం ఉదయం 10 గంటల నుంచి 11 గంటల సమయంలో దీక్షా మాలతోనే స్వామివారిని దర్శించుకుంటారు. అనంతరం లడ్డూ ప్రసాద విక్రయ కేంద్రాన్ని తనిఖీ చేస్తారు. అక్కడి నుంచి వెంగమాంబ అన్నదాన సత్రానికి చేరుకుని భక్తులకు అందించే అన్న ప్రసాదాలను పరిశీలిస్తారు. అనంతరం టీటీడీ అధికారులతో సమావేశం నిర్వహిస్తారు. బుధవారం రాత్రి కూడా కొండపైనే బస చేస్తారు. ఆయన చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్ష గురువారానికి పూర్తవుతుంది. దీక్ష విరమణ అనంతరం గురువారం సాయంత్రం 4 గంటలకు కొండ కిందకు చేరుకుంటారు. తిరుపతి నగరంలో ఏర్పాటు చేసిన వారాహి సభలో పాల్గొంటారు. అనంతరం విజయవాడకు తిరుగు ప్రయాణమవుతారు.

# జమిలిపై ముందుకే!

### పార్లమెంటులో 3 బిల్లులు పెట్టనున్న కేంద్రం
### వీటిలో రెండు రాజ్యాంగ సవరణ బిల్లులు
### మొదటి దాంతో లోక్‌సభ, అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు.. రాష్ట్రాల ఆమోదం అక్కర్లే
### రెండో రాజ్యాంగ సవరణ స్థానిక ఎన్నికలపై..
### ఎస్ఈసీలతో సంప్రదించి ఒకే ఓటరు జాబితా
### దీనిని కనీసం సగం రాష్ట్రాలు ఆమోదించాలి



న్యూఢిల్లీ, సెప్టెంబరు 29: లోక్‌సభలో బీజేపీకి సొంతంగా మెజారిటీ లేకపోయినా.. 'ఒకే దేశం-ఒకే ఎన్నిక'పై మోదీ ప్రభుత్వం ఏ మాత్రం వెనక్కి తగ్గడంలేదు. జమిలి ఎన్నికలను సాకారం చేసేందుకు పార్లమెంటులో మూడు బిల్లులను ప్రవేశపెట్టాలని సంకల్పించింది. వీటిలో రెండు రాజ్యాంగ సవరణ బిల్లులు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ సారథ్యంలోని అత్యున్నత స్థాయి కమిటీ చేసిన సిఫారసులను కేంద్ర మంత్రివర్గం ఇటీవల ఆమోదించిన సంగతి తెలిసిందే. ప్రతిపాదిత మొదటి రాజ్యాంగ సవరణ బిల్లు ప్రకారం.. 'అపాయింటెండ్ డే (ప్రభుత్వం ప్రా రంభమయ్యే రోజు)'కు సంబంధించి 82ఏ అధికరణ లో కొత్తగా సబ్‌క్లాజ్ (1) చేరుస్తారు. లోక్‌సభ, అన్ని రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల అసెంబ్లీల పదవీకాలాన్ని ఒకేసారి ముగించేందుకు 82ఏలోనే సబ్‌క్లాజు (2) జోడిస్తారు. ఇక లోక్‌సభ పదవీకాలం, రద్దుకు సంబంధించి 83(2) అధికరణను సవరించి కొత్తగా సబ్‌క్లాజ్ (3), (4)లను చేరుస్తారు. రాష్ట్రాల అసెంబ్లీల రద్దు నిబంధనలూ ఇందులో ఉంటాయి. 327అధికరణను సవరించి 'సమాంతర ఎన్నికలు' అనే పదబం?ధాన్ని జోడిస్తారు. ఈ బిల్లుకు కనీసం సగం రాష్ట్రాలు ఆమోదించాల్సిన అవసరం లేదని కోవింద్ కమిటీ సిఫారసు చేసింది. దీనిని క్యాబినెట్ ఆమోదించింది. ఇక రెండో రాజ్యాంగ సవరణకు మా త్రం కనీసం సగం రాష్ట్రాల అంగీకారం తప్పనిసరి. ఎందుకంటే ఇది స్థానిక ఎన్నికలకు సంబంధించింది. పూర్తిగా రాష్ట్ర జాబితాలోని అంశం. లోక్‌సభ/అసెంబ్లీ ఎన్నికలతో పాటు సమాంతరంగా పంచాయతీరాజ్/పురపాలక, నగరపాలక సంస్థలకూ ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ల(ఎసఈసీ)తో కేంద్ర ఎన్నికల కమిషన్ (ఈసీ) సంప్రదింపులు జరి పి అన్ని ఎన్నికలకూ ఒకే ఓటర్ల జాబితా రూపొందించడానికి ఉద్దేశించిన బిల్లు ఇది. దీనిప్రకారం 324ఏ అధికరణను కొత్తగా చేరుస్తారు. రాజ్యాంగం ప్రకారం ఈసీ, ఎస్ఈసీ వేర్వేరు వ్యవస్థలు. ఈసీ రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, లోక్‌సభ, రాజ్యసభ, అసెంబ్లీ, శాసనమండలి ఎన్నికలు నిర్వహిస్తుంది. ఎస్ఈసీ పంచాయతీలు, మునిసిపాలిటీల ఎన్నికల నిర్వహణ బాధ్య త చూస్తున్న సంగతి తెలిసిందే. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల నియమ నిబంధనలు కేంద్ర పాలిత ప్రాం తాలైన పుదుచ్చేరి, ఢిల్లీ, జమ్మూకశ్మీరు అసెంబ్లీలకు కూడా వర్తించేలా మూడు చట్టాలు.. ఢిల్లీ దేశరాజధాని ప్రాంత ప్రభుత్వ చట్టం (1991), కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వ చట్టం (1963), జమ్మూకశ్మీరు పునర్వ్యవస్థీకరణ (2019) చట్టాలను సవరించాలని మూడో బిల్లులో ప్రతిపాదించనున్నారు. వీటికి సంబంధించిన అధికరణల్లో 12 కొత్త సబ్‌క్లాజులను చేరుస్తారు. రెండు దశల్లో జమిలి ఎన్నికలను నిర్వహించాలని కోవింద్ కమిటీ సూచించింది. మొదటి దశలో లోక్‌సభ, అన్ని రాష్ట్రాలకు ఒకేసారి ఎన్నికలు జరపాలని పేర్కొంది. ఇవి జరిగిన వంద రోజుల్లోపు రెండో దశలో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరపాలని సిఫారసు చేసింది.




## సంగ్య తండాలో మద్యపాన నిషేధం గ్రామ ప్రజల తీర్మానం

### - మద్యం అమ్మితే లక్ష రూపాయల జరిమానా

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 29 యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని సంగ్య తండా ప్రజలు చేసిన తీర్మానం ఏమనగా ఈరోజు నుంచి తండాలో మద్యం అమ్మరాదు, మద్యానికి బానిసలై ఆర్థికంగా, విద్యాపరంగా, వెనుకబడి పోతున్నారు, ఎన్నో కుటుంబాలు దిక్కుతోచే స్థితిలో చిందర బంధరమవుతుంది, మద్యం సేవించి బాధ్యత లేకుండా ఇంట్లో ఆడవాళ్లు చాలా ఇబ్బందులు పడుతున్నారు, ఇది గమనించిన ప్రజలు ఇలాంటి పరిస్థితి మరొక ఇంటికి రావద్దని తండాలో సంపూర్ణంగా నిషేధించాలని తీర్మానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో పోలీసు వారి సహకారంతో, తండాలో యువకులు ప్రజల సమక్షంలో బహిరంగంగా ర్యాలీ తీయడం జరిగింది అన్ని షాపులకి సూచనలు ఇవ్వడం జరిగింది ఇట్టి నిర్ణయని అతిక్రమించినచో చట్టపరమైన చర్యలకు అర్హులుమరియు లక్ష రూపాయల జరిమానా ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు, మహిళలు పోలీస్ శాఖ వారు తదితరులు పాల్గొన్నారు



## బస్సు టైమింగ్ మార్చాలని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ టీం ఆధ్వర్యంలో అచ్చంపేట డిపో మేనేజర్ కు వినతి పత్రం

నాగర్ కర్నూల్ జిల్లాతెలకపల్లి వార్త మిర్రర్ 29/09/2024 తెలకపల్లి మండల పరిధిలోని లక్నారం గ్రామా నికి వచ్చే అటువంటి అచ్చంపేట డిపో బస్సు టైమింగ్ మార్చాలని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కమిటీ జిటి శ్యామ్ అండ్ టీం నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఆవంచ సాల్వా చారి టీం అచ్చంపేట డిపో డిఎం కి వినతి పత్రం అందజేశారు గత మూడు సంవత్సరాల నుండి అచ్చంపేట నుండి వచ్చే బస్సు ఉదయం 7:30 కి లక్నారం చేరుకుంటుంది ఈ టైం కు బస్సు వస్తే విద్యార్థులకు తిని వెళ్లడానికి ఇబ్బందికరంగా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు బస్సు టైం మార్చి ఉదయం 8:30 కు వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు బస్సు మిస్ అయితే లక్నారం నుండి గోలగుండం మూడు కిలోమీటర్లు రెగ్యులర్ గా నడుచుకుంటూ వెళ్తున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ విషయము అచ్చంపేట డిపో మేనేజర్ విద్యార్థులపై చొరవ చూపి బస్సు వేళ లు మార్చాలని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు డి ఎం ఈ విషయంపై సానుకూలంగా స్పందించి టైం మార్పుకు చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు



## కీ,శే రిటైర్డ్ హెడ్మాస్టర్ గిరికటి సత్తయ్య గౌడ్ దశదిన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్- రాపర్తి సురేష్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు గరికటి నిరంజన్ గౌడ్ తండ్రి కీ,శే రిటైర్డ్ హెడ్మాస్టర్ గరికటి సత్తయ్య గౌడ్ దశదిన కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ ,స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, కీ,శే సత్తయ్య గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు కొండ గిరి గౌడ్, హైకోర్టు న్యాయవాది రాపర్తి వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు




## సగర విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల దరఖాస్తులకు ఆహ్వానం

### - తెలంగాణ సగర సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 29 తెలంగాణ సగర సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 2023-2024 విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సగర విద్యార్థిని, విద్యార్థులకు అందించే ప్రతిభా పురస్కారాల సెలక్షన్ కు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సగర విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించడం జరుగుతుంది. ప్రతిభ పురస్కారాల ప్రధానోత్సవం 7- 10 -2024 సోమవారం ఉదయం 10 గంటలకు వేదిక సుందరయ్య జ్ఞాన కేంద్రం భాగ్ లింగంపల్లి హైదరాబాద్ దరఖాస్తులకు చివరి తేదీ ఈ నెల 30వ తేదీ లోపు స్వీకరించడం జరుగుతుందని సంఘం సభ్యులు తెలిపారు

# అచ్చంపేట నియోజకవర్గ జిల్లా ఎన్నికల సన్నాహక సమావేశం

### ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర

నాగర్ కర్నూల్ వార్త మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 29 నాగర్ కర్నూల్ జిల్లా సగర సంఘం ఎన్నికల సన్నాహక సమావేశం అచ్చంపేటలో ఆదివారం నిర్వహించారు. అచ్చంపేట నియోజకవర్గ సగర సంఘం ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల ప్రతినిధులతో ఈ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా ఎన్నికల ప్రచార కమిటీ కన్వీనర్ మోడల ఆంజనేయులు సగర అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ సగర మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో ఉన్న అన్ని గ్రామ కమిటీలు పటిష్టమైన నాయకత్వం జిల్లాలు రావడం కోసం మంచి వ్యక్తులను ఎన్నుకోవాలని సూచించారు. సగర జాతి ఆర్థికంగా రాజకీయంగా ముందడుగు వేసే క్రమంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి గ్రామంలో సగరులు పోటీ చేయాలని పిలుపునిచ్చారు. మరింత సంఘటితమై ప్రభుత్వం నుంచి రావాల్సిన సంక్షేమ ఫలాలను సాధించుకోవడం కోసం ముందుకు సాగాలని సూచించారు. భవిష్యత్తు తరాల మేలుకొరకు గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సంఘాలలో నాయకులు సేవ దృక్పథంతో పని చేయాలని తెలిపారు. వచ్చే నెల 6వ తేదీన నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జరిగే జిల్లా సగర సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలలో ప్రతి



గ్రామం నుంచి సగరులు భాగస్వాములు కావాలని సూచించారు. ఈ సన్నాహక సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మొల్ల బాబు సగర, వేముల వెంకటయ్య సగర, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వివేకానంద సగర, జిల్లా మాజీ గౌరవాధ్యక్షులు భీమయ్య సగర, జిల్లా మాజీ కోశాధికారి పద్మయ సగర, జిల్లా ఎన్నికల ప్రచార కమిటీ కో కన్వీనర్లు వెంకటయ్య సగర, వెంకటేష్ సగర, పడకంటి రాజు సగర, సీనియర్ సంఘ నాయకులు సుధాకర్ సగర, గోవర్ధన్ సగర తదితరులు పాల్గొన్నారు.





## ఇంటిపైకి బుల్డోజర్ వెళ్లాలంటే ముందు నన్ను దాటండి

### - మీ ఇండ్లకు నాది భరోసా

### - ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి...హైడ్రా కూల్చివేతలలో భాగంగా ఇటీవల అధికారులు పలు కాలనీలలో మార్కింగ్లు చేసిన నేపథ్యంలోచైతన్యపురి డివిజన్ ఫణిగిరి కాలనీలో స్థానిక ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పర్యటించారు.అనంతరం కాలనీవాసులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు.అధికారులు ఎలాంటి మార్కింగులు వేసిన,మీకు ఎలాంటి నష్టం జరగనివ్వనని సుధీర్ రెడ్డి కాలనీవాసులకు హామీ ఇచ్చారు.మీ ఇంటికి నేను భరోసా ఇస్తున్నానని వారికి తెలియజేశారు.బుల్డోజర్లు రావాలంటే నన్ను దాటాలి అని సుధీర్ రెడ్డి తెలిపారు.ప్రభుత్వం ఒక ప్రణాళికబద్ధంగా చేయాల్సింది పోయి తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తుందని ఇది సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు.ఏది ఏమైనా అన్ని పార్టీలను కలుపుకొని ముందుకు పోతామని, ప్రజలకు ఎలాంటి నష్టం కలిగినివ్వమని సుధీర్ రెడ్డి కాలనీవాసులకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు ఆనంతుల రాజిరెడ్డి,లింగాల రాహుల్ గౌడ్,తోట మహేష్ యాదవ్,సొంటి చంద్రశేఖర్ రెడ్డి మరియు చుట్టుపక్కల కాలనీవాసులు పాల్గొన్నారు.




## కీ,శే గంజి పార్వతమ్మ దశదిన కార్యక్రమానికి హాజరైన

### – జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ రాష్ట్ర అధ్యక్షు లు ఐటిపాముల విజయ్ కుమార్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి నారాయణపురం మండలం పుట్టపాక గ్రామంలో ఎస్ వి ఎల్ గార్డెన్స్ లో కీ,శే గంజి పార్వతమ్మ దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై కీ,శే గంజి పార్వతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన జాతీయ చేతి వృత్తుల ఐక్యవేదిక పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఐటిపాముల విజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో గంజి శ్రీనివాసులు, గంజి ప్రభాకర్, గంజి సుధాకర్, గంజి కర్ణాకర్, గంజి రాము, తదితర బంధుమిత్రులు పాల్గొన్నారు



## మృతుడి కుటుంబానికి ధ్యాప నిఖిల్ రెడ్డి ఆర్థిక చేయూత

ఊర్కొండ సెప్టెంబర్ 29 వార్త మిర్రర్ ప్రతినిధి:-ఊర్కొండ మండలంలోని బొమ్మరాజు పల్లి తండాకి చెందిన వెంకటయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. పార్టీ నాయకుల ద్వారాఈ విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్,కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. తక్షణమే కాంగ్రెస్ నాయకుల ద్వారా రూ"5000 అందజేశారు. భవిష్యత్తులో కుటుంబ సభ్యులనీ అన్ని రకాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గ్రామ దేవత ఉత్సవాలు అమ్మవారికి శాంతి పూజలు.

### - ప్రతి ఒక్కరూ సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించాలి ఏటూరు నాగారం ఎస్సై ఎస్కే తాజుద్దీన్

ఏటూరు నాగారం, సెప్టెంబర్ 29,వార్త మిర్రర్,

మండల కేంద్రంలోని రామాలయంలో వీధిలో గ్రామ దేవత ముత్యాలమ్మ ఉత్సవాలను ఆదివారం గ్రామ ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.గ్రామ దేవత ఉత్సవ కార్యక్రమాలకు స్థానిక ఎస్సై ఎస్కే తాజుద్దీన్ హాజరై అమ్మవారికి పాలాభిషేకం. నేయాభిషేకం. దీపారాధన శాంతి పూజా కార్యక్రమాలలో పాల్గొని అమ్మవారికి చీర జాకెట్ మంగళసూత్రాలను అందించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రతి ఒక్కరూ సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించాలని అమ్మవార్ల ఆశీస్సులు గ్రామంలో ప్రజలందరికీ ఉండాలని అన్నారు.కుల మతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి ఒకే కుటుంబంల ఐక్యతగా ఉండాలన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ముత్యాలమ్మ గుడి నిర్మాణానికి సహాయ సహకారాలు అందించి గుడికి రేకులు కలర్స్ విరాళంగా అందించిన ఎస్సై గారికి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గ్రామ పెద్దలు కే రతన్ కుమార్ కొండాయి రమేష్ దుర్గం శ్రావణ్ భోగం నాగేష్ దుర్గం దుర్గారావు చిన్న భోగు కన్నేశ్వరరావు. సునర్ కానీ శ్రీను కొండ గొర్ల దుర్గయ్య. జాడి పిచ్చి. దుర్గం రాజేశ్వరి దుర్గం దేవి కొండాయి పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతుల కల్పనలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది

### - బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి



యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు, విద్యావ్యవస్థను పటిష్టం చేస్తామని ప్రభుత్వం ప్రకటనలకే పరిమితమైందని ఆచరణలో చూపడం లేదు అని అన్నారు చాలా బడుల్లో మూత్రశాలలు, మరుగుదొడ్లు లేవు, నీటి సౌకర్యం, అదనపు గదులు వంటి మౌలిక వసతులు కల్పించడం లేదని అన్నారు ఫలితంగా విద్యార్థులు ఉపాధ్యాయులు అవస్థలు పడుతున్నారు ప్రభుత్వం స్పందించి మౌలిక వసతులు కల్పించాలని కోరారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగిందన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన మిషన్ భగీరథలో భాగంగా అన్ని పాఠశాలలకు నీటి సౌకర్యం కల్పించాలని ఆదేశాలు ఉన్న విద్యాధికారుల నిర్లక్ష్యంతో నీటి సమస్యలు వస్తున్నాయని తెలిపారు కొన్నిచోట్ల విద్యార్థులతోనే గదులు శుభ్రం చేయిస్తుండగా మరిన్ని కొన్ని చోట్ల ఉపాధ్యాయులు డబ్బులు పోగుచేసుకొని వంతుల వారిగా పరిశుభ్రత చర్యలు తీసుకుంటున్నారని అన్నారు, అప్పటి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు విద్యారంగంపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించి ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలో, డిగ్రీ కళాశాలలు నిర్మించారు వాటితో పాటు కస్తూర్బా బాలికల పాఠశాలలకు గురుకుల ఆదర్శ నవోదయ మహాత్మ జ్యోతి పూలే పాఠశాలలకు ప్రత్యేక నిధులు కేటాయించి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించే విధంగా చర్యలు తీసుకున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం లో 10 నెలలు కావస్తున్న విద్యాశాఖ మంత్రి లేకపోవడం ప్రభుత్వ పాఠశాలలకు స్కూల్ మేనేజ్మెంట్ కమిటీలు లేకపోవడంతో క్షేత్రస్థాయిలో అధికారులు పాలకుల నిర్లక్ష్యం వల్ల నిరుపేద విద్యార్థులకు సరైన విద్యా వసతులు పౌష్టికాహారం అందక వారు అనారోగ్యం బారిన పడుతున్నారని అన్నారు ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థని బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్



## ఆబిద్ అలీ ఖాన్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉర్దూ భాష పరీక్ష పోటీలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 29

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని మదీనా మస్జిద్ ఆవరణలో ఆబిద్ అలీ ఖాన్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉర్దూ దాని మరియు ఉర్దూ లాంగ్వేజ్ యొక్క పరీక్షలను హాఫీస్ మొహమ్మద్ సద్దాం ఆధ్వర్యంలో హాఫీస్ మొహమ్మద్ మునవర్ వా హాఫీస్ అన్వర్ వా హాఫీస్ అబ్దుల్ రాహుఫ్ పర్యవేక్షణలో ఇంగ్లీష్ మాధ్యమంలో చదువుతున్న విద్యార్థులకు ఉర్దూ భాషా పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఇట్టి పరీక్షల్లో 75 విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాయికల్ సెంట్రల్ ముస్లిం కమిటీ అధ్యక్షులు మహమ్మద్ సోహెల్, ఉపాధ్యక్షుడు మొహమ్మద్ షాకీర్, సెక్రటరీ ముజాహిద్, తబ్లీక్ జమాత్ అధ్యక్షులు మొహమ్మద్ సాబీర్ , షాకీర్, మొహమ్మద్ అబ్దుల్ హాశం, మొహమ్మద్ సబిల్, మహమ్మద్ జుబేర్, జమాతే ఇస్లామి అధ్యక్షులు శంషీరుల్ హా క్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# జ్వరంతో 12 ఏళ్ల బాలిక మృతి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 29



జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన తాలూక మనీషా (12) బాలిక జ్వరంతో శనివారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గ్రామానికి చెందిన మనీషా ఓ ప్రైవేట్ పాఠశాలలో ఏడో తరగతి చదువుతుండగా రెండు రోజుల క్రితం జ్వరంతో ఆస్పత్రిలో చేరింది. జ్వరం తీవ్రం కావడంతో మనీషాను కుటుంబ సభ్యులు కరీంనగర్ ఆస్పత్రి కి తరలించగా శనివారం మృతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు.



## దశ దిన కర్మలకు ఆర్థిక సహాయం చేసిన గోపాలరావు పేట కాంగ్రెస్ యువ నేత అచ్చా నవీన్

పినపాక. సెప్టెంబర్ 29, వార్త మిర్రర్, పినపాక మండలం తోగ్గూడెం పంచాయతీ గోపాలరావుపేట గ్రామంలో యువజన కాంగ్రెస్ పార్టీ స్టేట్ సోషల్ మీడియా కో కన్వినర్ అచ్చా నవీన్ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో గ్రామంలో కొద్దీ రోజుల క్రితం అనారోగ్యం తో భాద పడుతు మరణించిన గంప మంగమ్మ అంత్య క్రియలకు 2000 రూపాయలు,దశ దిన కర్మలకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.అంతే కాకుండా సహాయం చేసి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరుపున ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమం లో పులుగుజ్జు లక్ష్మి,గాడుదుల సమ్మక్క, ఊడుగుల గౌరయ్య,పులుగుజ్జు సాంబశివరావు, పసల రాము, మార్తా మనోజ్, అచ్చా ప్రశాంత్, చింతల జంపయ్య,తదితరులు పాల్గొన్నారు....



## పేద ప్రజలకు అండగా నిలిచి కష్ట సుకల్లో తోడున్న పెద్దన్న మన కుమారన్న

**- జననేత ను స్మరించుకుంటూ నివాళ్లు అర్పించి**

**- అభిమాన నాయకుడి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి.**

మంగపేట, సెప్టెంబర్ 29, వార్త మిర్రర్, ఆదివారంరోజు మంగపేట మండల కేంద్రం లోని వైస్సార్ సెంటర్ నందు మంగపేట మండల కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రియతమా నాయకులు జననేత బడుగు బలహీన వర్గాలకు పెద్దన్న లాగా అండగా నిలిచి అన్న అంటే హక్కున చేర్చుకున్న మన ములుగు జిల్లా మాజీ అధ్యక్షులు దివంగత నేత స్వర్గీయ శ్రీ నల్లెల కుమారస్వామి 64 వ జన్మదిన వేడుకలు మండల కేంద్రం లోని ఘనంగా నిర్వహించీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం ప్రభుత్వ పాఠశాల లో వృద్ధాశ్రయం లో ఫ్రూట్స్, బ్రేడ్స్ ప్యాకెట్లు అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమం లో....జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల నాయకులు, సీనియర్ నాయకులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన కారు ఇద్దరు మృతి



కొండ మల్లేపల్లి సెప్టెంబర్ 29 వార్త మిర్రర్ :ద్విచక్ర వాహనాన్ని కారు ఢీ కొట్టిన ఘటనలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన ఘటన ఆదివారం నాడు కొండ మల్లేపల్లి మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై రాంమూర్తి, మృతుల బందువులు తెలిపిన వివరాల ప్రకారం నేరడిగొమ్ము మండలం బుగ్గతండాకు చెందిన లోటావత్ భీముడు (23), అతని అన్న కుమారుడైన వెంకటేష్(8) ఇద్దరు కలిసి ఆదివారం ఉదయం తమ ద్విచక్రవాహనంపై నాంపల్లి మండలం రేఖ్యతండాలో గల బందువుల ఇంటికి వెళ్తున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్-సాగర్ రాష్ట్ర రహదారిలో కొండమల్లేపల్లి మండలం చెన్నారం గేట్ మూల మలుపు వద్ద హైదరాబాదు



నుంచి ఐదుగురు విద్యార్థులు కారులో చీరాలకు వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. బాలుడు వెంకటేష్ అక్కడికక్కడే మృతి చెందగా, తీవ్రంగా గాయపడ్డ భీముడుని దేవరకొండ ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. మృతదేహాలను శవపరీక్ష నిమిత్తం దేవరకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించామని, ప్రమాదానికి కారణమైన కారు, అందులో ఉన్న ఐదుగురిని అదుపులోకి తీసుకున్నట్లు, మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.



## మార్కెట్ కమిటీ చైర్మన్ గా జమున మాధవ రెడ్డి నియామకం

**- శాలువాతో సత్కరించి అభినందించి, శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బాలు నాయక్**

దేవరకొండ సెప్టెంబర్ 29 వార్త మిర్రర్ ::

దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన కొండమల్లేపల్లి వాస్తవ్యులు నాయిని జమున మాధవ రెడ్డి, దొంతం అలివేలు సంజీవ రెడ్డి ని నేడు హైద్రాబాద్ లో తన నివాసం వద్ద ఘనంగా శాలువాతో సత్కరించి,అభినందించి,శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన విభాగ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవికి మాదిగలకు మొండిచేయి

**కాంగ్రెస్ పార్టీకి మాదిగలు ఓట్లు వేయడానికి తప్పా**

**మార్కెట్ కమిటీ చైర్మన్ కు మాదిగలకు అవకాశం దక్కలేదు**

**ఎమ్మార్పీఎస్ టి ఎస్ నియోజకవర్గం అధ్యక్షులు పొట్ట మురళి మాదిగ**

దేవరకొండ సెప్టెంబర్ 29 వార్త మిర్రర్ :దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ కు మాదిగలు ఓట్లు వేయడానికి తప్పా దేవరకొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవి ఒక్కసారైనా నోచుకోలేదు అని, ఎమ్మార్పీఎస్ టి ఎస్ దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు పొట్ట మురళి మాదిగ అన్నారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవి ఇప్పటివరకు ఏ ఒక్కసారైనా మాదిగలకు దక్కలేదు కాంగ్రెస్ ప్రభుత్వంకు మాదిగల ఓట్లు వేయడానికి తప్ప పదవులు వీళ్ళకు అక్కరలేదు అన్నట్టు స్థానిక ఎమ్మెల్యే బాలు నాయక్ మార్కెట్ డైరెక్టర్ నామినేట్ పదవి మాదిగలకు ఇవ్వకుండా అగ్రకులాలకు ఇవ్వడం ఇది సరికాదని ఎమర్పీస్ టీస్దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు పొట్ట మురళి మాదిగ అన్నారు అదేవిధంగా రానున్న రోజుల్లో స్థానిక ఎలక్షన్లలో దేవరకొండ నియోజకవర్గం లో 8 మండలాల్లో కనీసం మూడు ఎంపీపీ లు మరియు జడ్పిటిసిలు ఎస్సీ రిజర్వేషన్లు వచ్చేలాగున రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని తెలియజేయడం జరిగింది రాష్ట్రంలోని మాదిగలపై



కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర సరికాదు అంబేద్కర్ అభయాసం12 లక్షల రూపాయలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 9 నెలలు గడిచిన ఇప్పటివరకు వాటి ఊసు లేకుండా వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డి రానున్న ఎలక్షన్లలో నా మాదిగలంతా ఓటు ద్వారా బుద్ధి చెప్తారని తెలియజేయడం జరిగింది కార్యక్రమంలో చందంపేట మండల అధ్యక్షుడు అందుగుల సైదులు మాదిగ పీఏ పల్లి మండల అధ్యక్షులు రవణంపల్లి వెంకట్ జిల్లా నాయకులు దర్శనం శివ తరి గోవర్ధన్ సీనియర్ నాయకులు నరసింహ నేరేడుగొమ్ము మండల అధ్యక్షులు కుక్కల మల్లయ్య కొమ్ము ఉదయ్ ఎర్ర విజయ్ ఎర్ర సైదులు తదితరులు పాల్గొన్నారు.

# కోల్ బెల్ట్ తో కాంట్రాక్టర్ వీరభద్రరావుకు విడదీయరాని బంధం

మందమర్రి సెప్టెంబర్ 29: వార్త మిర్రర్ ప్రతినిధి సింగరేణి కోల్ బెల్టు వ్యాప్తంగా కాంట్రాక్టర్ వీరభద్ర రావు తో విడదీయరాని బంధం ఉందని ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తో పాటు పలువురు పట్టణ ప్రముఖులు, సింగరేణి అధికారులు తెలిపారు. పట్టణంలో వీరభద్ర రావు(కోనేరు) ట్రాన్స్ పోర్ట్ పేరుతో సుపరిచితుడైన కాంట్రాక్టర్ కోనేరు వీరభద్రరావు ఇటీవల అనారోగ్యంతో విజయవాడలోని ఆయన నివాసంలో మృతి చెందగా, ఆదివారం పట్టణంలోని సింగరేణి ఇల్లందు క్లబ్లో ఆయన కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తో పాటు మాజీ ఎమ్మెల్యే లు నల్లాల ఓదెలు, బోడ జనార్ధన్, సోత్కు సంజీవరావు లు, పట్టణ ప్రముఖులు వజీర్ సుల్తాన్, మంద తిరుమల్ రెడ్డి, బండి సదానందం యాదవ్, నోముల ఉపేందర్ గౌడ్, సింగరేణి అధికారులు హాజరై వీరభద్రరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. ఈసందర్భంగా వీరభద్రరావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తూ, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, వీరభద్రరావుతో వారికున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వీరభద్ర రావు సింగరేణి కోల్ ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్ గా పట్టణం తోపాటు సింగరేణి వ్యాప్తంగా మంచి పేరు గడించారని తెలిపారు. అప్పట్లో కోల్ ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్ అంటే సింగరేణి వ్యాప్తంగా వీరభద్ర రావు ట్రాన్స్ పోర్ట్ కు మంచి పేరు




కలదన్నారు. పట్టణంలోని ఎంతో మందికి తన ట్రాన్స్ పోర్ట్ లో ఉద్యోగాలు కల్పించడంతో పాటు తన లాగే కోల్ ట్రాన్స్ పోర్ట్ లో రాణించాలనే అనుకునే ఔత్సాహికులకు అవకాశాలు కల్పించడం తోపాటు, వారికి వెన్నుదన్నుగా నిలిచి, సహాయ సహకారాలు అందించారని, అదేవిధంగా ఎంతో మంది నిరుపేదలకు సేవా కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరభద్రరావు కుటుంబ సభ్యులు ఆయన సతీమణి వెంకటరమణమ్మ, కుమారుడు కోనేరు ప్రసాద్ బాబు, మనవళ్లు డాక్టర్ ఫణికుమార్, కృష్ణకాంత్, వికాస్, కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, పట్టణ ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్ , శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్ ని, మేడ్చల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ల ను కలసి సన్మానం చేసిన గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి

ఎల్బీనగర్ 29 సెప్టెంబర్

రాష్ట్ర పంచాయతీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క ), టీపీసీసీ ప్రచార కార్యదర్శి మధు యాష్కి గౌడ్, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వజ్రేష్ యాదవ్, ఉప్పల్ నియోజికవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి లను ఆదివారం వారి నివాసాలలో గడ్డి అన్నారం వ్యవసాయ పండ్ల మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ బాస్కర చారి శాలువాతో ఘనంగా సత్కరించారు. చైర్మన్, వైస్ చైర్మన్ ల తో పాటు మార్కెట్ డైరక్టర్లు రఘుపతి రెడ్డి, నవరాజ్, అంజయ్య, మచ్చేందర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, గణేష్ నాయక్,%ొ%నవరాజ్, గోవర్ధన్ రెడ్డి, వెంకట్ గుప్త, జైపాల్ రెడ్డి, మేకం లక్ష్మి, నరసింహ, ఇబ్రహీం గార్లను కూడ అభినందించి ఈ సందర్భంగా మార్కెట్ అభివృద్ధి కోసం సహకారం అంద చేస్తామని తెలిపారు.



## పల్లె రుచులు రెస్టారెంట్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

దేవరకొండ సెప్టెంబర్ 29 వార్త మిర్రర్::

దేవరకొండ మండలం తూర్పుపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన పల్లె రుచులు రెస్టారెంట్ ను నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పసందైన రుచుల కోసం పల్లె రుచులు రెస్టారెంట్ సందర్శించాలని కోరారు.నాణ్యమైన ఆహారం అందించాలని కోరారు.ప్రతి ఒక్కరు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,సంకు కొండల్ రెడ్డి, రెస్టారెంట్ నిర్వాహకులు మాజీ సర్పంచ్ పాత్లవత్ పద్మదస్రు నాయక్,చింతపల్లి పుల్లయ్య, నాగవరం మహేష్, కశిరెడ్డి రవీందర్ రెడ్డి, జైహింద్ రెడ్డి,రేపని ఇదయ్య, వజిద్, బొడ్డుపల్లి కృష్ణ, రమావత్ తులిసిరాం, వాడత్య బాలు,బొడ్డుపల్లి శేఖర్, జనార్దన్ రావు,బొడ్డుపల్లి అంతయ్య, మహేందర్, సాజిద్, వెంకటయ్య,తదితరులు ఉన్నారు



## నిఘా నిడలో ఏటూర్ నాగారం 33 సీసీ కెమెరాలు ఏర్పాటు ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్

ఏటూరు నాగారం, సెప్టెంబర్ 29, వార్త మిర్రర్,


ఏటూరు నాగారం మండల కేంద్ర%శీ% తొ పాటు మండలంలోని ఆయా గ్రామలు ప్రధాన కూడలిలో పోలీస్ నిఘా వ్యవస్థను పటిష్టం చేయడానికి 36 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది.ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీస్ లతో సమానం.నేరాలు నియంత్రించడంలో నిందితులను గుర్తించడంలోసీసీ కెమెరాలు ఎంతగానో ఉపయో గపడతాయి. ములుగు జిల్లా ఎస్పీ శబరీష్. ఏటూరు నాగారం ఏ ఎస్పీ శివ ఉపాధ్యాయ అదేశాల మేరకు సిఐ అనుముల శ్రీనివాస్ సూచనలతో మండలంలో సి సి కెమెరాలు ఏర్పాటు చేసి నిత్యం పర్యవేక్షణ చేయడం జరుగుతుంది.ములుగు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో మారుమూల గ్రామీణ ప్రాంతాలలో సైతం. సరిహద్దు ప్రాంతాలలో సైతం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అనునిత్యం పర్యవేక్షణ చేస్తున్నామ న్నారు.శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజారక్షణ ధ్యేయంగా ప్రజలతో మమేకమవుతూ ఫ్రెండ్లీ పోలీస్ గా వ్యవహరిస్తూ నేరాలను నియంత్రించడం కోసం పోలీస్ శాఖ ఎల్లవేళలా సిద్ధంగా ఉండి పనిచేయడం జరుగుతుంది.గ్రామాలలో కొత్త వ్యక్తులకు ఆశ్రయం కల్పించవద్దు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే తమకు సమాచారం అందించాలని 100 డయల్ చేయాలని తెలిపారు. యువత క్షణకావేశాలకు లోనై తమ బంగారు భవిష్యత్తును డ్రగ్స్ మత్తు పదార్థాలకు అలవాటై తమ జీవితాలు నాశనం చేసుకోవద్దు అన్నారు. ప్రతి కదలికలను నిఘ నేత్రం తొ పర్యవేక్షణ చేస్తున్నామన్నారు.



## రాయికల్ పట్టణ గౌడ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 29

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. రాయికల్ పట్టణ గౌడ సంఘం అధ్యక్షునిగా ఏనుగందుల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షునిగా పోన్నం శ్రీకాంత్ గౌడ్, కోశాధికారిగా బండి ప్రవీణ్ గౌడ్ ఎన్నికయ్యారు..ఈ కార్యక్రమంలో ఎన్నికల కమిటీ సభ్యులు మొగిలి పాక మహేష్, కైరంస్వామి, పెగ్గర్ల నారాయణ, వల్ల కొండ మహేష్, గుర్రం నరేష్, బి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మందమర్రి సెప్టెంబర్ 29: వార్త మిర్రర్ ప్రతినిధి

పట్టణంలోని రామకృష్ణాపూర్ (,వి)రాఘవేంద్ర ఉన్నత పాఠశాలలో 1999-2000లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక కార్యక్రమం ఆదివారం జిల్లా కేంద్ర%శీ% మంచిర్యాల పట్టణంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్నేహితులు ప్రతి ఒక్కరూ విద్యార్థి జీవితంలో గుర్తుండిపోయే తీపి జ్ఞాపకాలను మధురానుభూతులను గుర్తు చేసుకుంటూ, ఒకర్ని ఒకరూ ఆప్యాయంగా పలకరించుకున్నారు. వారికి విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులను సాదరంగా ఆహ్వానించారు. ఎన్నో ఏళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకుని, మధుర జ్ఞాపకాలను తలుచుకుంటూ సంతోషంగా గడిపారు.వారు చదువుకున్న రోజుల్లో కొన్ని మధుర జ్ఞాపకాలు గుర్తుచేసుకుంటూ, సందడి చేశారు. చదువు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



## పురుషోత్తం రెడ్డి భౌతిక కాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ సెప్టెంబర్ 29 వార్త మిర్రర్ ::తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ శాఖ ,సివిల్ సప్లై శాఖ మంత్రి వర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి గతంద్రి నలమాద పురుషోత్తం రెడ్డి మరణించిన విషయం తెలుసుకొని నేడు హైదరాబాద్ లో వారి స్వగృహంలో నలమాద పురుషోత్తం రెడ్డి భౌతిక కాయానికి నివాళులర్పించి,వారి కుటుంబానికి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,వారి ఆత్మ శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్ధించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.వారితో పాటు నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు ,ప్రజా ప్రతినిధులు, నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన విభాగ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన పాపను తిరిగి తల్లిదండ్రుల చెంతకు చేర్చిన పోలీసులు

### - పట్టణ ఎస్ఐ రాజశేఖర్ కు అభినందనల వెల్లువ



మందమర్రి సెప్టెంబర్ 29: వార్త మిర్రర్ ప్రతినిధి

పట్టణంలోని శ్రీపతి నగర్ కు చెందిన 5 సంవత్సరాల సనా ఫిర్దోష్ ఆదివారం ఉదయం ఇంటి నుండి బయటకు వెళ్లి కనబడకుండా పోయింది. ఇంటి చుట్టుపక్క పరిసరాలలో వెతికిన తల్లిదండ్రులకు పాప ఆచూకీ లభించకపోవడంతో కంగారుపడిన పాప తల్లిదండ్రులు ఎండి సాజిదా, రియాజ్ లు పట్టణ పోలీసులను ఆశ్రయించడంతో పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ హుటాహుటిన స్పందించి, ఆరు ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి, విస్తృతంగా దర్యాప్తు, తనిఖీలు నిర్వహించి, అతి తక్కువ సమయంలోనే పాపను వెతికి పట్టుకున్నారు. అనంతరం పాపను వారి తల్లిదండ్రులైన సాజీదా, రియాజ్ దంపతులకు అందజేశారు. అంత తక్కువ సమయంలోనే పాప ఆచూకీ కనిపెట్టిన పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ కు, పోలీస్ సిబ్బందికి పాప తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఎస్సై రాజశేఖర్ కు, సిబ్బందికి పలువురు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఏఎస్ఐ మజీద్ ఖాన్, బ్లూ కోర్టు సిబ్బంది సురేందర్, లచ్చు పటేల్, ఉత్తం వెంకటేష్, ఐడి పార్టీ అజయ్, హెూంగార్డ్ శ్రావణ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## కాంగ్రెస్ లో చేరిన విశ్వబ్రాహ్మణ సంఘం నేతలు

మందమర్రి సెప్టెంబర్ 29: వార్త మిర్రర్ ప్రతినిధి

జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నివాసంలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సూచనల మేరకు డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ సమక్షంలో విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నౌండ్ల సంతోష్ చారి, పలువురు విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ లో చేరిన వారిలో నస్పూర్ పట్టణ కార్పెంటర్ సంఘం గౌరవ అధ్యక్షుడు తొలికుంట్ల శ్రీనివాసచారి, నస్పూర్ పట్టణ అధ్యక్షుడు సజ్జనకు జగదీశ్వర చారి, ప్రధాన కార్యదర్శి తాటికొండ రాజేశం చారి, కోశాధికారి మాటూరి సత్యనారాయణ చారి, ఉపాధ్యక్షులు శ్రీమంతుల రాజవీరు చారి, స్వర్ణకార సంఘం నస్పూర్ మాజీ అధ్యక్షుడు శ్రీ రామోజీ సంతోష్ చారి, స్వర్ణకార సంఘం వ్యవస్థాపకులు తొలికుంట్ల రాజా చారి, జిల్లా నాయకుడు మునిగంటి శ్రీనివాస్ చారి, శ్రీరామోజు రాజా మొగిలి చారి లు కలరు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు మట్టల రమేష్ చారి, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మియాపూర్ వీరా చారి లు పాల్గొన్నారు.



## బిజెపి సభ్యత్వ నమోదుకు విశేష ఆదరణ

మందమర్రి సెప్టెంబర్ 29: వార్త మిర్రర్ ప్రతినిధి జిల్లా వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ (బిజెపి) సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ప్రజల నుండి విశేష ఆదరణ లభిస్తుందని, ప్రజలందరూ స్వచ్ఛందంగా బిజెపి పార్టీ సభ్యత్వం తీసుకుంటున్నారని బిజెపి జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ తెలిపారు. బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని వేముల బస్తీ, గోపాల వాడలో ఆయన స్థానిక బిజెపి నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి, బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ, ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ బిజెపి పార్టీ అని, దీనిలో సభ్యత్వం కోసం ప్రతి ఒక్కరు 8800002024 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇవ్వాలని సూచించారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ అభివృద్ధిలో అందరం భాగస్వామ్యం కావడానికి, ప్రతి ఒక్కరు బీజేపీ సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు వంగపల్లి వెంకటేశ్వరరావు, నాయకులు ఎలగందుల కృష్ణమూర్తి, మేన సూరి, రాజ్ కుమార్ లు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్ ను జయప్రదం చేయండి

### ఎస్సికేయు రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్




మందమర్రి సెప్టెంబర్ 29: వార్త మిర్రర్ ప్రతినిధి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోరుబాటలో భాగంగా సెప్టెంబర్ 30న నిర్వహిస్తున్న చలో హైదరాబాద్ కార్యక్రమానికి కాంట్రాక్ట్ కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై, జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ కోరారు. సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా పరిధిలోని ఎస్ఆర్పి ఓసిపి ఓబిలో పని చేస్తున్న బ్లాస్టింగ్ కాంట్రాక్ట్ కార్మికులతో నిర్వహించిన ద్వార సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణిలో వివిధ విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతన జిఓ లను సవరించి వేతనాలు పెంచకపోవడంతో, చాలీచాలని వేతనాలతో కార్మికులు వెట్టి చాకిరి చేస్తున్నారని ఆరోపించారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి కనీస వేతనాల జీఓ లను ను సవరించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం 2007 నుండి కనీస వేతన జీఓ లను సవరించలేదన్నారు. తెలంగాణ ఏర్పడితే బతుకులు మారతాయని ఆశపడ్డ కార్మిక వర్గానికి నిరాశ ఎదురయిందని ఆరోపించారు. మొన్నటి వరకు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో కనీసం కాంట్రాక్ట్ కార్మికులు ఉన్నారని సైతం గుర్తించని పరిస్థితి ఉండేదన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికుల గురించి, వారి వేతనాలు గురించి పదేపదే మాట్లాడుతున్నా, కనీస వేతనాల జీఓ లను విడుదల చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచుతామని, కోల్ బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేల తోపాటు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం హామీ ఇచ్చిన, తొమ్మిది నెలలు గడుస్తున్న వాటి ఊసే ఎత్తడం లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల జీఓ లను విడుదల చేసి, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 30న చలో హైదరాబాద్ కార్యక్రమానికి సింగరేణిలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులు కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓబి బ్లాస్టింగ్ కాంట్రాక్ట్ కార్మికులు వెంకట్, తిరుపతి, సతీష్, గోపాల్, రమేష్ లు పాల్గొన్నారు.

## స్ట్రక్చరల్ సమావేశాలు నిర్వహించాలి

### ఐటీ మాఫీ, సొంతింటి కలను నెరవేర్చాలి

### ఎస్సిడబ్ల్యూసి నాయకులు రామగిరి రామస్వామి, అల్లి రాజేందర్



మందమర్రి సెప్టెంబర్ 29: వార్త మిర్రర్ ప్రతినిధి సింగరేణిలో గత పది నెలల క్రితం నిర్వహించిన గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ లు గెలిచి, నెల క్రితమే గుర్తింపు పత్రం తీసుకున్న ఇప్పటివరకు స్ట్రక్చరల్ సమావేశాల జాడలేదని, వెంటనే స్ట్రక్చరల్ సమావేశాల నిర్వహించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ ఉపాధ్యక్షుడు రామగిరి రామస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ లు డిమాండ్ చేశారు. జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, సింగరేణిలో గెలిచిన కార్మిక సంఘాలకు రెండు సంవత్సరాల కాలపరిమితే ఉన్నందున మొదటి స్ట్రక్చరల్ సమావేశంలోనే కార్మికులకు అలవెన్సులపై ఐటీ మాఫీ, సొంతింటి కల, మారుపేర్ల మారు తదితర డిమాండ్లను నెరవేర్చి, కార్మికుల మన్ననలు పొందాలని సూచించారు. గత సంవత్సరం లాభాలపై గుర్తింపు సంఘమైన ఏఐటీయూసీ ప్రతిపక్షంలో ఉండగా 35శాతం లాభాల వాటా కొరకు డిమాండ్ చేసి, నేడు 33 శాతం లాభాల వాటా ఇప్పించడం, అందులోనూ పనులు పోగా తీసేసిన లాభం చెల్లించకుండా, సగం లాభాలు పక్కన పెట్టి, మిగిలిన లాభాలపై మాత్రమే 33 శాతం లాభాల వాటా పెంచడాన్ని కార్మికులు జీర్ణించుకోలేకపోతున్నారని, ఈ విషయంలో గెలిచిన సంఘాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. లాభాలపై 2021-22లో యాజ మాన్యం విడుదల చేసిన కరపత్రానికి, గుర్తింపు సంఘమైన ఏఐటీయూసీ నాయకులు విడుదల చేసిన కరపత్రానికి తేడాలు ఉన్నాయని, గమనించుకోవాలని సూచించారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం లాభాలపై కార్మికుల ఉన్న అపోహలు పోగొట్టడానికి గతంలో కరపత్రం విడుదల చేసే ఆనవాయితి ప్రకారం ఈసారి గత పది సంవత్సరాల లాభాలు లెక్కలను సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేసి, కార్మికుల్లో నెలకొన్న గందరగోళాన్ని తొలగించాలన్నారు. అదేవిధంగా ఏరియాలో కార్మికులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఏరియాలోని కేక ఓసి తోపాటు గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని క్వార్టర్లు లేని కార్మికులకు మున్సిపాలిటీ ప్రకారం ఇంటి కిరాయి చెల్లించాలని, కాసీపేట 1,2 గనులకు వెళ్లడానికి కేకే ఓసిపి పక్క నుండి వేసిన రోడ్డు వెంబడి లైటింగ్ ఏర్పాటు చేయడం వంటివి ఏఐటీయూసీ నాయకత్వం ప్రాతినిధ్య సంఘంగా ఉన్నప్పటి నుండి విఫలమయ్యారని, ఇప్పటికైనా గుర్తింపు సంఘంగా ఇలాంటి పెండింగ్ సమస్యలపై స్ట్రక్చరల్ సమావేశాలు తొందరగా నిర్వహించి, సమస్యలు పరిష్కరించాలన్నారు. ఇతర సంఘాలను విమర్శించడంలో చూపే శ్రద్ధ స్ట్రక్చర్ సమావేశాలు నిర్వహించి, కార్మిక సమస్యలు పరిష్కరించడం చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సంకె వెంకటేష్, జి విద్యాసాగర్, కె చైతన్య రెడ్డి, ఎల్ రమేష్, ఏ అభిలాష్ లు పాల్గొన్నారు.



## భువనగిరి మండల పి ఆర్ టి యు మండల అధ్యక్షులుగా ఎన్నికైన సురేంద్ర మోహన్ సాగర్ ని సన్మానించిన వెల్వర్తి ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు అవనగంటి మల్లేష్- బాతరాజు రాజేష్

భువనగిరి వార్త మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 29

తెలంగాణ పిఆర్ టీ యు భువనగిరి మండల అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన సురేంద్ర మోహన్ సాగర్ ని వెల్వర్తి ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు అవనగంటి మల్లేష్, బాతరాజు రాజేష్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పి ఆర్ టి యు సంస్థని బలోపేతం చేయడానికి నరేంద్ర మోహన్ కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు ఉపాధ్యాయుల సమస్యలని పాఠశాల విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వారి సమస్యల పరిష్కారానికై కృషి చేసే నాయకుడు సురేంద్రమోహన్ అని కొనియాడారు



## దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారికి మోడీ కేర్ ప్రొడక్టు అప్పన్న హస్తం

### - మోడీ కేర్ మార్కెటింగ్ డైరెక్టర్ మోగుదాల శంకరయ్య

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి నేటి సమాజంలో దీర్ఘకాలిక వ్యాధులతో షుగర్, బీపీ, అధిక బరువుతో బాధపడుతున్న ప్రజలకు మోడీ కేర్ అప్పన్న హస్తముగా నిలిచిందని అన్నారు, మోడీ కేర్ మార్కెటింగ్ డైరెక్టర్ మోగదాల శంకరయ్య మోడీ కేర్ ప్రోడక్ట్ నీ వాడిన వారు సంతోషంగా ఉన్నారని షుగర్, బీపీ నార్మల్ స్థాయికి రావడం అధిక బరువు ఉన్నవాళ్లు బరువు తగ్గడంలో మోడీ కేర్ ప్రోడక్ట్ ని ప్రజలు వాడుతున్నారని తెలిపారు, నేటి మార్కెట్లో ప్రతి వస్తువు అధిక ధరలతో పేద మధ్యతరగతి ప్రజలు కొనలేని పరిస్థితిలో ఉన్నాయని, వీరికి ఉపయోగపడేలా మోడీ కేర్ ఫుడ్ సప్లమెంటరీ, పర్సనల్ కేర్, హెల్త్ కేర్, ఫుడ్ కేర్, లాండ్రీ కేర్, అగ్రికల్చర్ కేర్, ఇలా 14 కేటగిరీలుగా 700కు పైగా ఉన్నాయని తెలిపారు. మెడికేర్ ప్రోడక్ట్ పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉన్నాయని మా మోడీ కేర్ ప్రోడక్ట్ తక్కువ ధరలో లభిస్తూ.! ఆరోగ్యవంతంగా ఉండడానికి మోడీకేర్ ఎంతో ఉపయోగపడుతుందో ప్రజలకు అర్థమైందని తెలిపారు, ప్రజలు మోడీ కేర్ ప్రోడక్ట్ ప్రజలు వాడుతున్నారని ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు మోడీ కేర్ మార్కెటింగ్ డైరెక్టర్ మోగుదాల శంకరయ్య ప్రజలను ఆదాయంలో ఆరోగ్యంలో వారికి అండదండగా ఉన్న మోడీ కేర్ కృతజ్ఞతలు తెలిపారు మోగుదాల శంకరయ్య

## బ్రహ్మ ముహూర్తం లో ఎందుకు నిద్ర లేవాలి



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 29

చాలామంది ప్రముఖులు తాము ఎక్కువగా బ్రహ్మ ముహూర్తంలోనే నిద్రలేస్తామని చెబుతుంటారు. దైవచింతనకూ బ్రహ్మముహూర్తాన్ని మించింది లేదనేదీ తెలిసిందే. మనకు అందుబాటులో ఉన్న ఇరవైనాలుగ్గంటల్లో బ్రహ్మ ముహూర్తానికి ఎందుకంత ప్రాధాన్యం.... ఆ సమయంలో నిద్రలేస్తే మంచిదని చెప్పడం వెనుక ఉన్న లాభాలేంటో తెలుసుకుందామా... బ్రహ్మముహూర్త సమయం... దీన్నే అమృత సమయమనీ, బ్రహ్మకాలమనీ అంటారు. ఇది బ్రహ్మకు సంబంధించిన సమయం కాబట్టే ఆ పేరు వచ్చింది. తెల్లవారు జామున మూడున్నర- మూడు ముప్పావు నుంచి అయిదు- అయిదన్నర గంటల మధ్యలో ఉన్న కాలానికే బ్రహ్మముహూర్తమని పేరు. పూర్వం మహర్షులు, రుషులు ఆధ్యాత్మిక చింతన చేసేందుకు ఈ పవిత్రమైన సమయాన్నే ఎంచుకునేవారట. ఒకప్పుడు ఇళ్లల్లో పెద్దవాళ్లు కూడా సంగీత సాధనకూ, చదువుకునేందుకూ పిల్లల్ని బ్రహ్మముహూర్తంలోనే నిద్రలేపేవారు. సూర్యోదయానికి దాదాపు గంటన్నర లేదా గంటా ముప్పైఆరు నిమిషాల ముందుగా వచ్చే ఈ సమయంలో నిద్రలేచి, కాలకృత్యాలు తీర్చుకుని.. ఆ తరువాత అరుణోదయాన్ని చూస్తే ఆరోగ్యానికి ఎంతో మంచిది. సూర్యుడి కన్నా ముందు... ప్రత్యక్ష నారాయణుడి రథసారథిగా పిలిచే అరుణుడు (అనూరుడు అనే పేరూ ఉంది) ఎర్రని కిరణాల రూపంలో దర్శనమిస్తాడు. లేలేత అరుణ కిరణాలతో కాసేపు మాత్రమే కనిపించే ఆ సుందరమైన దృశ్యం... ఆహ్లాదకరంగా అనిపించడంతోపాటు శరీరానికి విటమిన్ డి కూడా పుష్కలంగా అందిస్తుంది. ఇక, బ్రహ్మముహూర్త సమయంలో నిద్రలేవడం వల్ల కలిగే లాభాలను గమనిస్తే ఈ సమయంలో చుట్టూ ప్రశాంతంగా ఉంటుంది. ఎలాంటి శబ్దమూ వినిపించదు. దాంతో దైవారాధన చేసినా, విద్యార్థులు చదువుకున్నా, ఏదయినా ఓ పనిని చేపట్టినా ఏకాగ్రతతో పూర్తిచేస్తాం. మనసు చేస్తున్న పనిపైనే లగ్నం అవుతుంది. ఇంద్రియాలూ అప్రమత్తంగా పనిచేస్తాయి. అన్నింటికీ మించి మెదడు పనితీరూ చురుగ్గా ఉంటుందని శాస్త్రవేత్త చెబుతున్నారు. వీటన్నింటిద్వారా సానుకూల దృక్పథం కూడా పెరుగుతుంది. ఆ ప్రభావం మిగిలిన రోజుపైనా పడి క్రమంగా నెగెటివ్ ఆలోచనలు దూరమవుతాయని పరిశోధనల్లోనూ తేలింది. అంతేకాదు... ఈ సమయంలో గాలి కూడా పరిశుభ్రంగా ఉంటుంది. ఆ గాలిని పీల్చడం వల్ల శరీరం ఆరోగ్యంగానూ ఉంటుంది. ఒత్తిడి సమస్య కూడా అదుపులోకి వస్తుంది. వీటన్నింటి కారణంగా జీర్ణ వ్యవస్థ, జీవక్రియల పనితీరూ మెరుగ్గా ఉంటుంది. ముఖ్యంగా ఏవైనా వ్యాయామాలూ, ధ్యానం వంటివి చేయాలనుకునేవారికీ, వ్యక్తిగత అభివృద్ధికోసం దృష్టిపెట్టే వారికీ ఇదే సరైన సమయమని చెబుతారు. తిరుమల శంకర్ రాయికల్ ప్రతినిధి




## ఒకేసారి 4,000 మంది స్టీల్ ప్లాంట్ కార్మికుల తొలగింపు?

విశాఖపట్నం వార్త మిర్రర్

ఏపీలో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై నిరసనలు కొనసాగుతున్న వేళ కార్మికులకు భారీ షాక్ తగిలింది. ఏకంగా 4వేల మంది కాంట్రాక్ట్ కార్మికులనుతొలగించినట్లు సమాచారం. వారి గేట్ పాస్ లను వెనక్కి తీసుకోవాలని వివిధ విభాగాల్లోని కాంట్రాక్టర్లకు, సూపర్ వైజర్లకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది.విషయం తెలుసుకున్న కార్మికులు ఆందోళనకు దిగారు. తొలగింపు ప్రక్రియను నిలిపేయాలని డిమాండ్ చేస్తున్నారు.

